# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

32 - తప్పిపోయిన కుమారుడు

(THE LOST SON)



సమర్పించినవారు

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

**Bible Stories for Children to Read and Color**

## 32 - తప్పిపోయిన కుమారుడు

(THE LOST SON)



## 32 - తప్పిపోయిన కుమారుడు (THE LOST SON)

*లూకా 15:11-31*

ఒక కుమారుడు తనకు చాలా ధనమును ఇవ్వమని తన తండ్రిని కోరాడు. ఇంటినుండి దూరప్రాంతమునకు వెళ్ళి సరదాగా గడుపుట ఎంతో సంతోషమని ఆ కుమారుడు తలంచాడు. అతడు వెళ్ళి తన ధనమునంతా దుర్వినియోగము చేసినందున తినుటకు అతనికి ఆహారముకూడా లేకుండా పోయింది. అప్పుడు అతడు తాను తన కుటుంబముతో ఉన్నప్పుడు ఎంత మంచిగా ఉన్నాడో గుర్తుచేసుకొని, తిరిగి తన ఇంటికి వెళ్ళుటకు నిర్ణయించుకొనెను. అతని తండ్రి తన కుమారుడు మరల తిరిగి వచ్చినందుకు ఎంతో సంతోషించినాడు. తండ్రి తన కుమారుని చూచి పరుగెత్తి అతనిని ఆహ్వానించి తన కుమారుడు తిరిగి వచ్చినందుకు తనయొక్క సంతోషాన్ని వ్యక్తపరచినాడు. ఆ తండ్రి ఈ విధముగా పలికినాడు : "నాకుమారుడు తప్పిపోయి తిరిగి దొరికినాడు."

ప్రార్థన

మా పరలోకపు తండ్రి! పేదలైన పాపులందరు నీయొద్దకు వచ్చి రక్షించబడవలెనని నీవు కోరుచున్నావు. ఎప్పుడైనా నేను నీయొద్ద నుండి తొలగి పోయినప్పుడు మరల నీ యొద్దకు తిరిగి వచ్చుటకును మరియు నీయొక్క క్షమాపణ పొందుటకును నాకు నేర్పుము. ఆమెన్!

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

మత్తయి 11:28

"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నాయొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగజేతును."

# బైబిల్ లోని జీవులు

## పిల్లి



పిల్లులు వాటికిష్టమైనవి చేయుచు స్వతంత్రముగా ఉండును. అవి అప్పుడప్పుడు తిరుగుటకు దూరముగా వెళ్ళుచూ మరల తిరిగి వచ్చుచుండును. నీపెంపుడు పిల్లి ఎప్పుడైన దూరముగా వెళ్ళిపోయి తిరిగి మరల నీయొద్దకు వచ్చినప్పుడు అది తిరిగి వచ్చినందుకు నీవు ఎంతగా అనందిస్తావో జ్ఞాపకమున్నదా!

అదేవిధముగా మనము కూడా యేసు మన యొక్క రక్షకుడని ఆయన యందు నమ్మకముంచినప్పుడు యేసు ఎంతో అనందించును. మనము ఎప్పుడైనా పాపము చేసి ఆయనకు దూరముగా వెళ్ళిన సమయాలలో తిరిగి మనము మనపాపములను తెలుసుకొని పశ్చాత్తపపడి యేసువైపు క్షమాపణకొరకు చూచినప్పుడు తిరిగి మనము ఆయన వారమగుదము.

# లూకా 15:21-24

21అతడు తండ్రితో 'నాన్నా! నేను దేవుని పట్ల, నీ
పట్ల పాపం చేసాను. నేను నీ కుమారుణ్ణని చెప్పు
కోవటానికి కూడా తగను' అని అన్నాడు. 22అతని
తండ్రి పని వాళ్ళతో, 'వెంటనే వెళ్ళి మంచి దుస్తులు,
వేలికి ఉంగరము, కాళ్లకు జోళ్ళు తెచ్చి యితనికి
తొడిగించండి. 23బాగా బలిసిన దూడను తీసుకు వచ్చి
కొయ్యండి. పండుగ చేసుకొందాం. 24చనిపోయిన
నా కుమారుడు బ్రతికి వచ్చాడు. తప్పి పోయినవాడు
తిరిగి దొరికాడు' అని అన్నాడు. వాళ్ళు వెంటనే పండుగ
చేసుకోవడం మొదలు పెట్టారు.

Translated by CLCI Bible College - Nidubrolu